క్లుప్తంగా

భద్రకాళికి అభిషేక పూజలు

చిట్వేలి : పాత చిట్వేలిలోని వీరభద్రుడు, భద్రకాళి ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, పసుపు అభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ పూజారి మృత్యుంజయ్ భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి



కుట్టుమిషన్ ట్రైనింగ్ పొందుతున్న మహిళలు

రాయచోటి టౌన్ : మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా స్కిల్ డెవలెప్‌మెంట్ అధికారి హరికృష్ణ, పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ శివశంకర్ మహిళలకు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో రెండవ విడత స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణను నిర్వహిస్తున్నారు. మొదటి విడతలో 12 రకాల కోర్సులకు సంబంధించి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించామని చెప్పారు. ఈ క్రమంలోనే రెండవ విడత శిక్షణను మహిళలకు కుట్టు మిషన్ ట్రైనింగ్ ఇస్తున్నట్లు తెలిపారు.

మానవత్వం చాటుకున్న పోలీస్



ప్రయాణికుడిని ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

రాయచోటి టౌన్ : రాయచోటి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మూర్ఛ వ్యాధి సోకి అపస్మారక స్థితిలో ఉన్న ప్రయాణికుడిని అక్కడే విధుల్లో ఉన్న బ్లూ కోట్ సిబ్బంది ఇన్‌చార్జి దశరథ్ వెంటనే స్పందించి ఆస్పత్రికి తరలించారు. మంగళవారం గుర్తు తెలియని ప్రయాణికుడు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మూర్ఛతో పడిపోయాడు. దీనిని గమనించిన ఆయన వెంటనే స్పందించి తోటి ప్రయాణికులతో కలసి ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు. ప్రయాణికులు పోలీసును అభినందించారు.

బైక్ చోరీ

ఓబులవారిపల్లె : మండల కేంద్రంలోని చెన్నరాజుపోడు రోడ్డులోని శ్రీ రిషీ అప్పర్ ప్రైమరీ పాఠశాల కరస్పాండెంట్ టి.యువరాజుకు చెందిన హీరో హోండా బైక్ (ఏపీ04 ఎల్ 7304)ను సోమవారం రాత్రి చోరీకి గురైంది. బాధితుడి కథనం మేరకు ఇంటి బయట బైక్‌ను పార్కింగ్ చేశా, ఉదయం లేచి చూస్తే బైక్ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈదే వరుసలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గురు రాఘవేంద్ర రెడ్డికి చెందిన బుల్లెట్ బైక్ ఇంటి బయట పార్క్‌చేసి ఉండగా హ్యాండిల్ లాక్ పగలగొట్టేందుకు దొంగలు విఫలయత్నం చేశారు. మండల కేంద్రంలో బైక్ దొంగలు తెగబడుతుండంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

ఆదర్శ ఉద్యోగుల సేవలు ప్రశంసనీయం



బహుమతులను అందజేస్తున్న డీఎం రమణయ్య

రాజంపేట : ఆర్టీసీకి ఆదర్శ ఉద్యోగుల సేవలు ప్రశంసనీయమని రాజంపేట డిపో మేనేజరు రమణయ్య అన్నారు. మంగళవారం కెఎంపీఎల్, ఈపీకెలను సాధించిన ఆదర్శ ఉద్యోగులను అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీని లాభాల బాటలో నడపడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ కార్మికనేతలు, కార్మికులు పాల్గొన్నారు. కండక్టరు సుభాషిని, డ్రైవర్ ఫిరోజ్, చంద్ర, ఏడీసీ టీఎంరావు, మెకానిక్ కృష్ణారెడ్డిలు ఉన్నారు.

కుటుంబ నియంత్రణ క్షేమకరం

రాజంపేట రూరల్ : కుటుంబ నియంత్రణ అటు దేశానికి ఇటు ఆరోగ్యానికి క్షేమకరమని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ఎస్వీ కృష్ణ తెలియజేశారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం నిర్వహించిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధిక జనాభా దేశ ప్రగతికి అవరోధమని అభిప్రాయపడ్డారు. పీపీ యూనిట్ అధికారి డాక్టర్ లక్ష్మి ప్రసన్న, వైద్యులు వికాస్, సౌజన్య, మస్తానీ, అశోక్, టీబీ సూపర్‌వైజర్ పిల్లి జయప్రకాష్, శివరాం, సీహెచ్‌ఓ రాష్ట్ర సంఘం గౌరవ అధ్యక్షుడు పిల్లి పిచ్చయ్య, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాలుకా అధ్యక్షుడు యు.సిద్ధిరామయ్య, డేటా ఆపరేటర్ నీరజ, సూపర్‌వైజర్‌లు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు చిట్టచివరి వ్యక్తికీ చేరాలి



రాజంపేట: సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి



ఓబులవారిపల్లె : ధృవీకరణ పత్రాలు అందజేస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల



రాజంపేట రూరల్ : లబ్ధిదారులకు పత్రాలు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి

- అదే జగనన్న సురక్ష లక్ష్యం
- మండలాల్లో పండుగ వాతావరణంలో సురక్ష కార్యక్రమం
- పాల్గొన్న ప్రభుత్వ విప్ కొరముట్ల, జెడ్పీ చైర్మన్ ఆకేపాటిలు

ఓబులవారిపల్లె : చిట్టచివరి లబ్ధిదారుడి సైతం సంక్షేమ ఫలాలు అందించడమే జగనన్న సురక్ష లక్ష్యమని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మంగంపేట సచివాలయం నందు నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రభుత్వవిప్ కొరముట్ల, ఏపీటీడీసీ డైరెక్టర్ సాయికిషోర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కొరముట్ల మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికలలో ఇచ్చిన హామీలతోపాటు చెప్పనటువంటి వాటిని కూడా ప్రజలకు సంక్షేమ పథకాల రూపంలో అందించారన్నారు. మంగంపేట అంటే సీఎంకు ప్రత్యేక అభిమానం ఉందని, పులివెందుల సొంత ఊరు అయితే మంగంపేట రెండో సొంత ఊరని పేర్కొన్నారు. టీడీపీ హయాంలో పరిష్కారం కాని మంగంపేట సమస్యలను జగన్ ముఖ్యమంత్రి అయ్యాక పరిష్కరించారని గుర్తు చేశారు. వలంటరీ వ్యవస్థను కించపరచడం సమంజసం కాదన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు పంజం సుకుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ కొలూరు మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ మినుగు సుధాకర్, సీపీఓ సుదర్శన్ రెడ్డి, తహసీల్దార్ పుల్లారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అమరేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ హరిబాబు, మార్కెట్ యార్డు డైరెక్టర్ వడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష లాంటిది

పెనగలూరు : జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు శ్రీరామరక్ష లాంటిదని రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నారాయణ నెల్లూరు, ఓబిలి సచివాలయాలలో జగనన్న సురక్ష కార్యక్రమంలో అజయ్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్షను సచివాలయాల పరిధిలో నిర్వహించి ప్రజలకు కావాల్సిన సర్టిఫికెట్లు, సంక్షేమ పథకాలు అక్కడే అందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులుగా ఉండి ఎవరికైనా అందకుంటే ఈ సురక్ష కార్యక్రమం ద్వారా అందించేందుకు వీలు పడుతుందన్నారు. వలంటరీ వ్యవస్థ ప్రజల సమస్యలు తీరుస్తుంటే కొంతమంది నాయకులు దుష్ప్రచారం చేయడం తగదన్నారు. నారాయణ నెల్లూరు సర్పంచ్ కేతా చక్రపాణి, ముదిరాజ్ సంఘం రాష్ట్ర డైరెక్టర్ గుండ్లూరు ఈశ్వరయ్య, జెడ్పీటీసీ సుబ్బరాయుడు, కోమంతరాజుపురం సర్పంచ్ రాజమ్మ, ఓబిలి సర్పంచ్ బాషా, తహసీల్దార్ శ్రీధర్ రావు, ఎంపీడీఓ వరప్రసాద్, మండల ప్రత్యేక అధికారి రంగరాజులు, లాడెన్, మాజీ సర్పంచ్ పులి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకు పాలనలో భాగమే జగనన్న సురక్ష

రాయచోటి అర్బన్ : ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగానే ప్రజల వద్దకు పాలనను తీసుకెళ్లడమే జగనన్న సురక్ష లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా అన్నారు. మంగళవారం స్థానిక డైట్ హైస్కూల్ ప్రాంగణంలో మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులకు అవసరమైన ధృవపత్రాలను అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రహిమాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, దిన్నెపాడు రవిరాజు, మున్సిపల్ ఆర్‌ఐ మల్లికార్జున, కౌన్సిలర్ నాగాంజలి, డీఈ సుధాకర్‌నాయక్‌తో పాటు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది, వలంటీర్లు, వైఎస్ఆర్‌సిపి శ్రేణులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్ ఆకేపాటి ఆధ్వర్యంలో..

రాజంపేట రూరల్ : మనందరి క్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి కొనియాడారు. మండల పరిధిలోని పెద్దకారంపల్లి పంచాయతీ సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష నిర్వహించారు. పాల్గొన్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి మాట్లాడుతూ కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చే పథకాలు ప్రవేశ పెడుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని కొనియాడారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా ప్రజలకు లబ్ధి చేకూరాలన్నా మనందరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. అనంతరం జగనన్న సురక్షలో దరఖాస్తులు చేసుకున్న వారికి పత్రాలను పంపిణీ చేశారు. తహసీల్దార్ ముద్దా సుబ్రమణ్యంరెడ్డి, ఎంపీడీఓ ఎస్.ఫణిరాజకుమారి, ఏఓ ఎం.బాలమునిస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామాపురంలో..

రామాపురం : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పేద బలహీన బడుగు వర్గాల పేదలందరికీ రక్ష లాంటిదని లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి అన్నారు. మండలంలోని గోపగుడిపల్లె, చిట్లూరు గ్రామ సచివాలయంలోని గ్రామ సర్పంచ్‌లు సరోజమ్మ, రామానుజులుల ఆధ్వర్యంలో మంగళవారం జగనన్న సురక్ష గ్రామ సభను నిర్వహించారు. గోపగుడి పల్లెలో 275, చిట్లూరులో 115 మందికి వివిధ ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సుస్మిత, తహసీల్దార్ అరవిందకిషోర్, ఎంపీడీఓ హైదర్‌వలి, ఈఓపీఆర్‌డీ ఉషారాణి, ఏపీఎం దేవసేన, ఏపీఓ సురేంద్రనాథ్ రెడ్డి, జేఈ చంద్ర ఓబుల్‌రెడ్డి, ఏఓ శివశంకర్, మండల ఉపాధ్యక్షుడు బాబు, ఉప సర్పంచ్‌లు శివయ్య, మురళీమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీరబల్లెలో..

వీరబల్లె (రాయచోటిటౌన్) : ప్రజా సమస్యలను పరిష్కరించే వేదికగా జగనన్న సురక్ష ఉపయోగపడుతోందని వీరబల్లె ఎంపీపీ రాజేంద్రనాథరెడ్డి అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెద్దివీడు, ఓదివీడు గ్రామాలలో ప్రజలకు పలు రకాల సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ తులసమ్మ, ఎంపీడీఓ మల్లీశ్వరి, స్పెషల్ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, సర్పంచ్‌లు శంకరమ్మ, నాగిరెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

చిన్నమండెంలో..

చిన్నమండెం : మండల పరిధిలోని టి.చాకిబండ, దిగువగొట్టివీడు గ్రామ సచివాలయాల్లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 630 సర్టిఫికెట్లను ప్రజలకు మండల జేసీఎస్ అధ్యక్షుడు చుక్కా అంజనప్ప, తహసీల్దార్ శ్రీరాములునాయక్, ఎంపీడీఓ రహీంలు అందజేశారు. ఈఓపీఆర్‌డీ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ రాజేశ్వరి, ఎంపీటీసీలు శ్రీరాములు, శ్రీదేవి, సర్పంచులు రమణ, సహజహను, వైఎస్ఆర్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకోసమే జగనన్న సురక్ష

చిట్వేలి : ప్రజా అవసరాలు తీర్చడమే జగనన్న సురక్ష లక్ష్యమని మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రాజుకుంట, నగిరిపాడు గ్రామ సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష పథకం సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ధృవపత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామ నాయకులు కనకరాజు, నారాయణ, ప్రసాద్, లింగం లక్ష్మీకర్, శ్రీధర్ రెడ్డి, వెంకటరెడ్డి, శివరామిరెడ్డి, వెంకటేష్, ఎంపీడీఓ శివరామిరెడ్డి, తహశీల్దార్ శిరీషా, హౌసింగ్ ఏఈ సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ రామసుబ్బారెడ్డి, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

గాలివీడులో..

గాలివీడు : ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని వైస్ ఎంపీపీ యదుభూషన్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌మొహిద్దీన్, సర్పంచ్ లక్ష్మీదేవమ్మలు పేర్కొన్నారు. మంగళవారం గాలివీడు సచివాలయ ఆవరణలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనేద్దేశంతో ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇంకా అర్హులుగా ఉండి సంక్షేమ పథకాల లబ్ధి పొందని ప్రజలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు ధృవపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు వలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రాజంపేట : జగనన్న సురక్ష ప్రజలకు రక్ష అని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సుండుపల్లె మండలంలోని సుండుపల్లె సచివాలయం-1 వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని, 956 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఎంపీపీ రాజమ్మ, జెడ్పీటీసీ ఇస్మాయిల్, వైఎస్సార్‌సీపీ నేతలు రామస్వామిరెడ్డి, జేసీఎస్ కన్వీనరు రెహమాన్‌ఖాన్, ఎంపీటీసీ నసీమాభాను, కో–ఆప్షన్ సభ్యుడు కలీం, సర్పంచులు షరీఫ్, ఆకుల శ్రీను, శ్రీనివాసులరెడ్డి, భానుప్రకాశ్‌రెడ్డి, బీఎల్ నరసింహారెడ్డి, ఆనంద్‌రెడ్డి, సింగల్‌విండో అధ్యక్షుడు మధుసూదనరెడ్డి, బీసీ రాష్ట్ర డైరక్టరు రామ్మోహన్, కన్వీనరు అబ్దుల్లా, రహీం, ఆదంఖాన్, రవి, బాబురెడ్డి, వెంకట్రామిరెడ్డి, కుర్రనాయక్, సుబ్రమణ్యంనాయక్, ఇర్ఫాన్‌తో మండల తహసీల్దారు, ఎంపీడీఓ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెదినేని కాల్వలో..

పెదినేని కాల్వలో నిర్వహించిన జగనన్న సురక్షలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. ఈ సచివాలయం పరిధిలో 1412 ఇళ్లలో సర్వే పూర్తి చేశారు. అన్ని రకాల సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రఫీ, ఎంపీటీసీ నాగరాజు, నరసింహారెడ్డి, జయరాంరెడ్డి, రాజన్న, కృష్ణారెడ్డి, రాజగోపాల్, రమణ, సిద్దారెడ్డి, హరి, రఘురామరాజు, అశోక్, కృష్ణ, వై.సుబ్బారెడ్డి, మల్లికార్జునతోపాటు సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

వత్తలూరు గ్రామంలో..

పుల్లంపేట : మండల పరిధిలోని వత్తలూరు గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ జగనన్న సురక్ష ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. వత్తలూరు పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమంలో 120 ధృవీకరణ పత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. ఉపసర్పంచ్ ఎం.శంకర్ రెడ్డి, తహసీల్దార్ నరసింహకుమార్, ఎంపీడీఓ ప్రకాశం పాల్గొన్నారు.


పసుపులో విత్తనశుద్ధి తప్పనిసరి



విత్తనశుద్ధిని చేసి చూపిస్తున్న ఉద్యానాధికారి

సిద్దవటం : పసుపు పంట సాగులో దుంపకుళ్ళు నివారణకు విత్తనశుద్ధి తప్పనిసరి అని బద్వేల్‌కు చెందిన ఉద్యానాధికారి జయ భరత్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దపల్లెలో మంగళవారం పసుపులో విత్తనశుద్ధి చేసుకునే పద్ధతి గురించి ఆయన రైతులకు చేసి చూపించారు. ఈ సందర్భంగా ఉద్యానాధికారి జయ భరత్‌రెడ్డి మాట్లాడుతూ పసుపు కొమ్ములు విత్తనశుద్ధి కోసం ఎం–45 లేదా రిడోమిల్ కెమికల్స్ ద్వారా గాని, లేదా ట్రైకోడర్మా విరిడి, జీవ శిలీంద్ర నాశినిని ఉపయోగించ వచ్చన్నారు. ఎం–45 లేదా రిడోమిల్ 3 గ్రాములు ఒక లీటరు నీటికి చొప్పున, ట్రైకో డెర్మావిరిడితో చేసినట్లయితే 10 గ్రాములు ఒక లీటరు నీటికి చొప్పున కలిపి కొమ్ములను 30 నిమిషాల పాటు మందు కలిపిన మిశ్రమంలో ఉంచి తర్వాత నీడలో ఆరబెట్టి, విత్తినట్లయితే దుంప కుళ్ళును సమర్థవంతంగా నివారించవచ్చునన్నారు. సాలు పద్ధతిలో విత్తనాన్ని విత్తుకున్నట్లయితే అధిక వర్షాల వలన కూడా దుంపకుళ్ళు రాకుండా ఉంటుందని తెలిపారు. పసుపు రైతులందరూ తప్పకుండా డ్రిప్ ద్వారా పంటను సాగు చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రం సిబ్బంది ప్రేమ్ సందీప్, మౌనిక, సందీప్, ఝాన్సీ, పసుపు రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



అధికారులతో మాట్లాడుతున్న ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి

రాయచోటి టౌన్ : విద్యుత్ వినియోగదారుల అదాలత్‌ను విద్యుత్ వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని రాయచోటి విద్యుత్ శాఖ ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన రాయచోటి విద్యుత్‌శాఖ కార్యాలయ ఆవరణలో విద్యుత్ అదాలత్ ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాయచోటి విద్యుత్ శాఖ డివిజన్ పరిధిలోని సంబేపల్లె, చిన్నమండెం, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, వీరబల్లె, టి.సుండుపల్లె, రాయచోటి ప్రాంతాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు పాల్గొనవచ్చని చెప్పారు. అంతకు ముందుగా విద్యుత్ శాఖ ఏడీలు, ఏఈలు, లైన్ మెన్లతో సమావేశం నిర్వహించి పేరుకపోయిన పాత బకాయిల వసూళ్లపై దృష్టి పెట్టాలని సూచించారు.

ఈద్గాలో ప్రమాదకరంగా కరెంట్ తీగలు



ఏఈకి వినతిపత్రం అందిస్తున్న ముస్లింలు

చిట్వేలి : స్థానిక ఈద్గా ప్రాంగణంలో కరెంట్ తీగలు చాలా కిందకు ఉండి ప్రమాదకరంగా మారాయని మసీదు కమిటీ ప్రెసిడెంటు గాడి ఇంతియాజ్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక ముస్లింలతో కలిసి ట్రాన్స్–కో ఏఈ వెంకటాచలపతికి వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై గతంలో పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదన్నారు. ఇప్పుడైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు ఏఈని కోరారు. కార్యక్రమంలో ముత్తపల్లి అల్లాబకాష్, వైస్ ప్రెసిడెంటు షబ్బీర్, ఖలీల్ బాషా, ఆర్‌ఐ కమిటీ సభ్యులు బాషా, ఆరిఫుల్లా, ఫయాజ్, ఖాదర్ వలి, నిస్సార్, షమీవుల్లా, మతగురువు మౌలానా, జోహార్ అలీ కాస్మి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం



నిరసన దీక్షలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు

రాయచోటి అర్బన్ : అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించని పక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు. సమస్యల పరిష్కారంలో పాలకుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల నిరసన దీక్షను చేపట్టారు. ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి పాలకులు సిద్ధపడకపోతే అంగన్‌వాడీలు నిరవధిక పోరాటానికి సిద్ధమవుతారంటూ హెచ్చరించారు. అనంతరం ఈ మేరకు కలెక్టర్ గిరీషా పీఎస్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామాంజులు, అంగన్‌వాడీ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, రైతుసంఘం నేతలు బసిరెడ్డి, రామచంద్రతోపాటు పెద్ద ఎత్తున అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ప్రతి మహిళ నోట జగనన్న మాట

- సంక్షేమంతో ఆర్థికంగా అభివృద్ధి చెందామంటున్న లబ్ధిదారులు
- గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

సంబేపల్లె : సంక్షేమాభివృద్ధిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సరికొత్త అడుగులు వేస్తున్నారని అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దేవపట్ల పంచాయతీలోని అంబేడ్కర్ నగర్ కాలనీ, రెడ్డివారిపల్లెలోని ఆర్.వడ్డెపల్లె, రెడ్డివారిపల్లె, రెడ్డివారిపల్లె దళితవాడ, గొనిపల్లె, మాతమ్మ ఇండ్లు దళితవాడ, రాజువారిపల్లె దళితవాడ, ఎస్టీకాలనీ, రోడ్డువారి ఇండ్లు, ఎర్రదిన్నెల బిడికి, చామంచులవారిపల్లె, చెరువుముందరపల్లె కొత్తపల్లె, మల్లూరువాండ్లపల్లెల్లో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే జి. శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి గడపకు శ్రీకాంత్‌రెడ్డి వెళ్లి సమస్యలపై ఆరా తీయడంతో పాటు ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమం, అభివృద్ధి పథకాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగన్ పాలన సాగుతోందన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చి దేశంలోనే ఆదర్శ సీఎంగా జగన్ నిలుస్తారన్నారు. ఎస్సీల పక్షాన జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. అక్కచెల్లెమ్మల నోట జగనన్న మాట.. జగనన్న అందిస్తున్న పథకాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నామంటూ శ్రీకాంత్ రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేశారు. మహిళలకు ప్రతి అంశంలోనూ పెద్దపీట వేస్తున్నారన్నారు. యాభై శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం సీఎం జగనన్నకే సాధ్యమైందన్నారు.

దళిత వ్యతిరేకులు చంద్రబాబు, లోకేష్‌లు

దళితుల మనోభావాలను మాజీ సీఎం చంద్రబాబు నాయుడు, లోకేష్‌బాబులు దెబ్బతీశారని రెడ్డివారిపల్లె గ్రామంలోని దళితవాడల ప్రజలు ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో దళితుల్లో ఎవరు పుట్టాలని కోరుకోరుకుంటారని చంద్రబాబు వ్యాఖ్యనించగా.. ఇప్పుడు లోకేష్ దళితులను కించపరిచే విధంగా పరుష పదజాలంతో దూషించారని టీడీపీ ఎప్పుడూ దళితుల వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని శ్రీకాంత్‌రెడ్డికి దళితులు తెలియజేశారు. వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిదంబరరెడ్డి, ఎంపీపీ నాగశ్రీలక్ష్మీ, మండల కన్వీనర్ ఉదయకుమార్‌రెడ్డి, ఆవుల మల్లికార్జునరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఉపేంద్రనాథరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వడ్డి వెంకటరమణారెడ్డి, రెడ్డివారిపల్లె సర్పంచ్ ఉషా, యువరాజునాయుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు తహసీల్దార్ మహేశ్వరిబాయ్ పాల్గొన్నారు.

రాయచోటి అర్బన్ : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాయచోటి పట్టణంలో ఈనెల 12, 14, 15, 16 తేదీలలో నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్ తెలిపారు.

నేడు అప్పారాజుపేటకు ప్రభుత్వవిప్ రాక

పుల్లంపేట : మండల పరిధిలోని అప్పారాజుపేటలో బుధవారం (నేడు) జరుగనున్న సురక్ష కార్యక్రమానికి రైల్వేకోడూరు శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు హాజరు కానున్నట్లు ఎంపీడీఓ ప్రకాశం ఒక ప్రకటనలో తెలిపారు.

రామాలయంలో పూజలు

పెనగలూరు : మండలంలోని నల్లపరెడ్డిపల్లి పంచాయతీ నడింపల్లి అరుంధతివాడలో సోమవారం రాత్రి నూతన రామాలయాన్ని రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి దర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఈ ఆలయానికి రూ.5 లక్షల నిధులు మంజూరైనట్లు వారు తెలిపారు. నిధులు మంజూరునకు తనతోపాటు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కృషి చేసినట్లు వారు తెలిపారు.

విత్తనశుద్ధి మందుల పంపిణీ

రామాపురం : మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ కొత్తపల్లిలో మంగళవారం కడప జిల్లా ఊటుకూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త సాయి మహేశ్వరి సేద్య విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఆహార భద్రత మిషన్‌లో భాగంగా కేవీకే ఊటుకూరు ద్వారా 20 మంది ఎల్‌ఆర్‌జీ 105 రకం కందుల విత్తన శుద్ధి మందులను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. డాక్టర్ స్వామి చైతన్య మాట్లాడుతూ లోతు దుక్కులు దున్నడం ద్వారా భూమిలో ఉన్న ప్యూపా దశ పురుగులు చనిపోతాయని, వర్షం పడినప్పుడు నీరు భూమిలోకి ఇంకి తేమశాతం పెరుగుతుందని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి, ఆయన సతీమణి

రాయచోటి / రామాపురం : లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం రాత్రి రామాపురం మండలం ఎర్రంరెడ్డిగారిపల్లిలోని ఆయన స్వగృహంలో ఈ వేడుకలను నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, వైఎస్సార్‌టీయూసి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మంగళవారం ఉదయం నుంచి రాయచోటి నియోజకవర్గం పరిధిలోని పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు మోహన్ రెడ్డిని కలుసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మోహన్ రెడ్డికి రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో ఎమ్మెల్యే తల్లి, మోహన్ రెడ్డి సతీమణి పాల్గొన్నారు.

ప్రతి రైతుకు సాగు సాయం అందించండి

లక్కిరెడ్డిపల్లె : తెలంగాణ ప్రభుత్వ తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేలు సాగు సాయం అందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి, ఉపాధ్యక్షుడు రాజగోపాల్ రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం వారు స్థానిక తహసీల్దార్ ఉదయ శంకర్ రాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక సబ్సిడీ విత్తనాలు లేక ఎరువులు, మందుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. రైతుకు అండగా నిలిచి వారు సాగు సాయాన్ని అందించాలని కోరారు. రైతు సంఘం మండల నాయకులు గంగయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణలకు పాల్పడితే చర్యలు

సిద్దవటం : ఘర్షణలకు పాల్పడితే చర్యలు తప్పవని కడప డీఎస్పీ షరీఫ్ హెచ్చరించారు. మండలంలోని ఎస్.రాజంపేట గ్రామంలో మంగళవారం సాయంత్రం ఎస్సీ, ఎస్టీ కేసుపై డీఎస్పీ విచారణ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఇరు వర్గాలు సంయమనం పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఒంటిమిట్ట సీఐ పురుషోత్తంరాజు, ఎస్ఐ తులసీ నాగప్రసాద్, పోలీసులు పాల్గొన్నారు.